# ఆర్‌కె కళాశాలలో జాబ్ మేళా

ఇబ్రహీంపట్నం, మార్చి 31: ఏప్రిల్ రెండవ తేదీ కేతనకొండలో ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య తెలిపారు. మండలం లోని కేతనకొండ గ్రామంలోని ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మహేంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన జాబ్ మేళాను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.

# రేపు మెగా జాబ్‌మేళా

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం**

ఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 2న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టెక్ మహేంద్రా, పొలారీస్, రికసన్ ఇన్‌పోటెక్, కార్వి, ఏలియన్స్, విక్టరీ హెచ్‌ఆర్ కన్సల్టెన్సీ, నిప్రితీ సొల్యూషన్స్, విజిఎస్, ఫస్ట్ సోర్స్, ఐసియస్‌సిఐ, సెబరీ గ్రూప్, జాస్పర్ ఇండ్రస్ట్రీస్, టాటా మొదలగు కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని తెలిపారు. డిప్లొమా, డిగ్రీ, బిటెక్, ఎంబిఏ ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ ఎం.మహేంద్రనాథ్, ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య విడుదల చేశారు. జాబ్‌మేళాలో పాల్గొనే విద్యార్థులు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండానే ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని తెలిపారు.



**జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేస్తున్న కొండయ్య**

Sat, 01 April 2017
epaper.prajasakti.com/c/18

# ఆర్కే కాలేజీలో మెగా జాబ్‌మేళా రేపు

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం):** స్థానిక ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య తెలిపారు. కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. జాబ్‌మేళాలో టెక్‌మహేంద్ర, పోలారీస్, రిక్‌సన్ ఇన్‌ఫోటెక్, కార్వే, ఐసీఐసీఐ, జాస్పర్ ఇండస్ట్రీస్ వంటి 14 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. డిప్లమో, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. మేళా పోస్టర్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మహేంద్రనాథ్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య విడుదల చేశారు. జాబ్‌మేళాలో పాల్గొనే విద్యార్థులు ఎలాంటి ప్రవేశ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.



**పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేంద్రనాథ్, రామకృష్ణ**

సాక్షి Sat, 01 April 2017
epaper.sakshi.com//c/17975048

# ఆర్.కె.ఇంజనీరింగ్ కాలేజిలో మెగా జాబ్‌మేళా రేపు

ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రభాతవార్త

కేతనకొండలోని ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య తెలిపారు.ఈ జాబ్‌మేళాలో టెక్‌మహేంద్రా,పొలారిస్ వంటి 14కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.డిప్లమో,డిగ్రీ,బి.టెక్,ఎం.బి.ఎ చదివిన 2015,16, 17 పాస్ అవుట్ విద్యార్ధులందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని సూచించారు.రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవపసరం లేదని తెలిపారు.ఈ సందర్భంగా పోస్టర్‌ను క ళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణయ్య,డైరెక్టర్ డా.మహేంద్రనాథ్‌లు విడుదల చేశారు.

# రేపు ఆర్కే కళాశాలలో మెగా జాబ్‌మేళా

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం:** స్థానిక ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 2వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ మద్దులూరి మహేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా, టెక్ మహీంద్ర, ఇన్ఫోటెక్, జాస్పర్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ ప్రముఖ కంపెనీలతో పాటు మరో 14 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని అన్నారు. పాలిటెక్నిక్‌తో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేవని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య, ఏవో రంగయ్య పాల్గొన్నారు.